ప్రకాశం జిల్లా తేది:19.03.2024

ఎన్నికల నియమ నిబంధనలు అనుగుణంగా ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్ గారు

ఎలక్షన్ కోడ్ అమలు, పాటించాల్సిన నియమాలు, ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై నియోజకవర్గాల పోలీస్ నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ గారు

ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికబద్ధమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలి, సమస్యాత్మక/అతి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలి, ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే ట్రబుల్ మాంగర్స్, నేర చరిత కల్గిన వారిని బైండోవర్ చెయ్యాలి, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించాలి, ఎన్నికల సమయంలో నగదు, మద్యం మరియు ఇతర వస్తువుల అక్రమ రవాణాకు కళ్లెం వేసేలా చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీ ముమ్మరం చెయ్యాలి, ఎలక్షన్ సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: జిల్లా ఎస్పీ గారు

ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలు, పాటించాల్సిన నియమాలు, ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలపై జిల్లాలోని నియోజకవర్గాల పోలీస్ నోడల్ అధికారులు మరియు పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ గారు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఎస్పీ గారు మాట్లాడుతూ శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ఎన్నికల ప్రక్రియలో నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుండి నామినేషన్ దాఖలు దశ నుంచి ఎన్నికల ఫలితాల ప్రకటన వరకు పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ స్వేచ్ఛాయుత, పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు.

అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సమస్యాత్మక/అతి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, డిఎస్పీ/సీఐ/ఎస్సైలు గ్రామ సందర్శ న చెయ్యాలని, రాజకీయ నాయకులు, గ్రామా పెద్దలు, ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించాలని, గ్రామాల్లో అశాంతి, ఎలాంటి అల్లర్లు, గొడవలు ఉత్పన్నం కాకుండా ప్రణాళిక బద్ధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతి సెక్టార్ పోలీస్ ఆఫీసర్ వారి పరిధిలోని గ్రామాలు మరియు పోలింగ్ స్టేషన్ల సందర్శించాలని, అక్కడ చేపట్టవలసిన భద్రతా చర్యలు, గత ఎన్నికలలో జరిగిన వర్గవిభేదాలు, రాజకీయ గొడవలు, ప్రస్తుత స్థితిగతులు సమీక్షించి పై అధికారులకు తెలియజేయాలన్నారు.

గత ఎన్నికల్లో బూత్ స్థాయిలో జరిగిన గొడవలు, అవకతవకలు, అక్రమాలు, నేర కార్యకలాపాలు వంటి అనేక అంశాల ఆధారంగా రూపొందించిన వల్నరబుల్ మ్యాపింగ్ ను బట్టి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం పటిష్ట బందోబస్తు, కేంద్ర సాయుధ బలగాల మోహరింపుతో తగిన భద్రతపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఎలక్షన్ సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గత ఎన్నికల సంబంధించిన కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన పూర్తి చెయ్యాలని, ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే ట్రబుల్ మాంగర్స్, కంమ్యునల్ ఆఫెండర్స్, నేర చరిత కల్గిన వారిని బైండోవర్ చెయ్యాలని సూచించారు. పెండింగ్ NBWsను ప్రత్యేక టీంతో త్వరితగతిన ఎగ్జిక్యూట్ చెయ్యాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆయుధ లైసెన్స్ కలిగిన వారి వద్ద ఉన్న మిగిలిన ఆయుధాలను డిపాజిట్ చేయించాలన్నారు.

ఎన్నికల సమయంలో నగదు, మద్యం మరియు ఇతర వస్తువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేలా జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీ ముమ్మరం చెయ్యాలని, 24 ఫ్లయింగ్ స్క్వాడ్ లు క్షేత్రస్థాయిలో పటిష్ఠంగా పర్యవేక్షణ చేయాలని, సీజ్ చేసిన నగదు, నగలు, వస్తువులు, మద్యం వగైరా వివరాలను ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ESMS) యాప్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేసి నోడల్ ఆఫీసర్స్ కు తెలియజేయాలని, సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు తక్షణమే ప్రతిస్పదించాలని సూచించారు.

**ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, *ASP* (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, ఏఆర్ *ASP* అశోక్ బాబు, డిఎస్పీలు కిషోర్ బాబు, రామరాజు, అశోక్ వర్ధన్, *Ch.* శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఎలక్షన్ సెల్ సీఐ వి. సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు మరియు తదితరులు పాల్గొన్నారు.**





